## భారతదేశం : తల్లిపాల వారోత్సవాలు 2017 (1-7 ఆగష్టు)




# తల్లిపాల సంస్కృతికి సుస్థిర ప్రోత్సాహం

### ముఖ్య ఉద్దేశాలు :

1 తల్లిపాల సంస్కృతి రక్షణ(Protection), ప్రోత్సాహం (Promotion) మరియు సహకారానికి (Suppport) సమాజంలోని లాభాపేక్ష ఆశించని (Free from conflicts of Interest) వివిధరంగాలు మరియు ప్రభుత్వాలనుంచి సహకారానికై ప్రయత్నం.

2 తల్లిపాలు మరియు రెండు సంవత్సరములలోపు పిల్లల పోషణపద్ధతుల ఆచరణకు నిర్దేశించిన ప్రభుత్వ విధి విధానాలు మరియు ప్రణాళికల (Policy & Programme) పటిష్ఠ అమలుకు భాగస్వామ్య సంస్థలనుంచి లాభాపేక్షలేని సహకారానికి ప్రయత్నం.

3 తల్లిపాల సంస్కృతి, రక్షణ, ప్రోత్సాహం, సహకారానికి మరియు రెండు సంవత్సరములలోపు పిల్లల పోషణపద్ధతుల ఆచరణకు తగుచర్యలు తీసుకోవడం.

bpni
putting child nutrition at the forefront of social change

IBFAN
defending breastfeeding

# పరస్పర సహకారముతో కలిసి పనిచేయడానికి ఈ వారోత్సవాలు ఒక అవకాశము.

సకల జనులకు ఉపయోగకరమైన తల్లిపాల సంస్కృతిని (Breastfeeding) సుస్థిరముగ కొనసాగించడానికి అందరు కలిసి పనిచేయడమే 2017 సంవత్సరములోని తల్లిపాల వారోత్సవాల ముఖ్యసారాంశము. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో (ధనిక, పేద) తల్లిపాలిచ్చేవారి సంఖ్య పెంపొందించడానికి తల్లిపాల సంస్కృతి రక్షణ, ప్రోత్సాహము, సహకారము అనే 3 అంశాలు చాలా ముఖ్యమైనవి. 2030వ సంవత్సరానికి సాధించవలసిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (Sustainable development Goals) సాధనలో తల్లిపాల పాత్ర ఎంతో ఉన్నది. తల్లీ-పిల్లల ఆరోగ్యము, అసాంక్రమిక వ్యాధుల నివారణ(Non Communicable Diseases), పోషణ, విద్య,పేదరిక నిర్మూలన, ఆర్థిక ప్రగతి, సమానత్వం మొదలగు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు తల్లిపాల సంస్కృతి పాత్ర శాస్త్రీయముగ నిరూపించబడినది.




ఈ సంవత్సరము తల్లిపాల వారోత్సవాలను ఒక అవకాశముగ ఉపయోగించుకొని ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యక్తిగతంగా మరియు సామూహికముగ సంబందిత లాభాపేక్ష ఆశించని భాగ్యస్వాములతో కలసి తల్లిపాల సంస్కృతి అభివృద్ధికి తల్లులకు సహకారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలి. లేకుంటే తల్లిపాల సంస్కృతి కొనసాగింపు ఒక నెరవేరని కలగా మిగిలిపోగలదు.

తల్లిపాల సంస్కృతి కేవలం తల్లి యొక్క బాధ్యత అని అనుకోవడానికి లేదు. ఇందులకు ప్రభుత్వం, ఆరోగ్యవ్యవస్థ, కుటుంబం, సమాజం, యాజమాన్యం, సహఉద్యోగులు యావన్మంది బాధ్యత వహించవలసి ఉన్నది. ఇలా అందరు సహకరించినట్లుయితే పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి శాస్త్రీయంగా నిర్దేశింపబడిన బిడ్డపుట్టిన మొదటి ఆరు నెలల పూర్తి కాలం కేవలం తల్లిపాలు (Exclusive Breastfeeding) ఇప్పించడం, అటుపిమ్మట అదనపు ఆహారం (Complementary Feeding) ప్రారంభించి, తల్లిపాలు 2 సంవత్సరముల వయస్సువరకు వీలైతే మరింత కాలం కొనసాగించడం సులభతరమవుతుంది. తల్లిపాల సంస్కృతి "తల్లిపిల్లల మానవహక్కులకు" సంబంధించిన విషయం అని ఐక్యరాజ్యసమితి తమ వివిధ (UN Special Rapporteurs) విభాగాలతో కలసి పలు సందర్భాలలో సంయుక్త ప్రకటనలో తెలియచేసివున్నది. చక్కగా ఎదిగి ఆరోగ్యముగ జీవించడం పిల్లలకు ఉన్న హక్కు. దీనికి ఉన్నత పోషక విలువలు కలిగిన తల్లిపాలు చాలా ముఖ్యమైనవి.

తల్లిపాల గురించి తల్లులకు శాస్త్రీయ సమాచారము వివరించి తమ పిల్లలకు తల్లిపాలు అందించేలా చూడవలసి ఉన్నది. తల్లులకు మాతృత్వ, లైంగిక, పునరోత్పత్తికి సంబంధించిన సమస్యలకు విలువలతోకూడిన సమగ్ర ఆరోగ్య సేవలు (Good Quality Comprehensive Health Services) కల్పించవలసి ఉన్నది. ఇవి అన్నియూ తల్లికి గల హక్కులు.

ఉద్యోగస్తులైన తల్లులకు యాజమాన్యం తమ సంస్థలలో మాతృత్వ రక్షణా సౌకర్యము కల్పించాలి. సమాజంలో తల్లి ఎక్కడైన ఇబ్బంది పడకుండా తన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడానికి స్నేహపూరిత వాతావరణము ఉండేలా చూడాలి.

WHO/Unicef వారు 1989వ సంవత్సరం, ఒక సంయుక్త ప్రకటనలో తల్లిపాల సంస్కృతి పురోగతికి రక్షణ, ప్రోత్సాహము మరియు సహకారము అను 3 ప్రధానఅంశాల ఆవశ్యకతను తెలియజేశారు. అనగా

-ఆచరణలో ఉన్న ప్రభుత్వ విధి విధానాలు పటిష్ఠంగా అమలు పరచి వాణిజ్య సంస్థలనుంచి తల్లిపాల సంస్కృతికి రక్షణ. (Protection)

- తల్లిపాలు గురించి ఎలాంటి అనుమానాలకు చోటులేని సత్యసమాచారాన్ని తల్లికి అందించి ప్రోత్సహించడం(Promotion)

- ప్రసవించే ఆసుపత్రి, కుటుంబం, సమాజం, ఉద్యోగం చేసే సంస్థల నుండి తల్లికి సహకారము (Support) అందించడం.

ఈ మూడు అంశాల ఆచరణకు ఆశక్తిగల వ్యక్తులు మరియు లాభాపేక్ష ఆశించని సంస్థలు కలిసి ప్రయత్నిస్తే సాధ్యమవుతుంది. తల్లిపాల సంస్కృతి పెంపొందించడానికి మరియు సుస్థిరముగా కొనసాగించడానికి వ్యూహాత్మక పెట్టుబడులు అవసరము. పెట్టుబడుల విషయంలో ఆలస్యము చేయకుండా ప్రారంభించవలసిన అవసరము ఉన్నది.



# తల్లిపాల సంస్కృతి మరియు 2 సం॥లోపు పిల్లల పోషణపద్ధతులలో భారత దేశపు పరిస్థితి.


పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాల పాత్ర వెలకట్టలేనిదని మరియు పోతపాలతో (RISKS OF FORMULA / MIXED FEEDING) సమస్యలు ఉన్నాయని శాస్త్రీయముగా ఋజువులు ఉన్నప్పటికి తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య అంత ఆశాజనకముగ లేదని విశదమవుతోంది. ప్రస్తుతం మన దేశంలో ప్రతి సంవత్సరము 26 మిలియన్ల పిల్లలు పుడుతున్నారు. అంటే ప్రతి రోజూ ప్రసవిస్తున్న సుమారు 70,000 మంది పై చిలుకు తల్లులకు, పుట్టిన బిడ్డకు తల్లిపాలు ప్రారంభించడానికి సహకరించవలసివున్నది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 4 (NFHS -4) అంచనాలో దేశవ్యాప్తంగా కేవలం 41.6% పిల్లలు మాత్రమే పుట్టిన మొదటి గంటలో తల్లిపాలు త్రాగుతున్నారు.

అనగా మిగిలిన సుమారు 15 మిలియన్ల నవజాత శిశువులకు (Newborn Babies) ఈ సౌకర్యము అందడంలేదు. ఈ మధ్యకాలంలో ఆసుపత్రులలో ఎక్కువ శాతము ప్రసవాలు జరుగుతున్నప్పటికి అందరు తల్లులు ప్రసవించిన మొదటి గంటలో పిల్లలకు తల్లిపాలు ఇవ్వలేకున్నారు. అలాగే 55% పిల్లలు మాత్రమే "మొదటి 6 నెలలు పూర్తికాలం తల్లిపాలు" (Exclusive Breastfeeding) త్రాగుతున్నారు. (WHO&భారత ప్రభుత్వ జాతీయ పోషణ విధానములో పిల్లలకు మొదటి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించాలని సిఫార్సు చేయబడియున్నది.) ఈ విషయములో ఆలస్యము చేయకుండా ఆసుపత్రులలో తగు చర్యలు ప్రారంభించాలి. ఆసక్తికర విషయం ఏమిటంటే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 4 నిర్వహించిన మొత్తం జిల్లాలలో, 1/3 జిల్లాలలో 60% పిల్లలు మొదటి 6 నెలల పూర్తి కాలం తల్లిపాలు త్రాగుతున్నారు.


నిరుత్సాహపరిచే విషయమేమిటంటే 6-8 నెలల వయస్సులో పిల్లలకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారము (Complementary Feeding) అందించే విషయంలో గత 10 సం॥లలో 52.6% (NFHS -3) నుండి 42.7% (NFHS -4) కి తగ్గినది. కేవలం 8.7% పిల్లలు మాత్రమే 6-8 నెలల వయస్సులో (తల్లిపాలతో పాటు) పిల్లల చక్కటి ఎదుగుదలకు అవసరమైన 4 అంశాలతో కూడిన సరైన అదనపు ఆహారం తీసుకుంటున్నారు. అంటే 6-24 నెలల వయస్సు కాలంలో 23 మిలియన్ల పిల్లలు చక్కటి ఎదుగుదలకు అవసరమైన ఆహారము తీసుకోలేక పోతున్నారు. దీనికి పరిష్కారం - ఆహారము కొరత ఉన్నవారికి ఆహారము అందించడం, ఉన్నవారికి అదనపు ఆహారము అందించే విషయముపై అవగాహన కల్పించడం.

ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల ప్రోత్సాహక ప్రణాళిక, కార్యక్రమాల (Breastfeeding Support Policies and Programmes) తీరు తెన్నులు (WBT *i - World Breastfeeding Trends Initiatives*) 2015 సర్వేలో మన దేశములో ఆశించిన స్థాయిలో లేదు. కాకుంటే 2016 వ సంవత్సరంలో ఈ విషయములో కొన్ని ప్రోత్సాహక ప్రణాళికలు, కార్యక్రమాలు ప్రారంభం కావడం ఒక కొసమెరుపు.


పుట్టిన మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభం





ఆసుపత్రులలో ప్రసవాలు





6 నెలల వయస్సు పూర్తి కాలం కేవలం తల్లిపాలు




6-8 నెలల వయస్సు కాలంలో తల్లిపాలతో పాటుఅదనపు ఆహారం తీసుకుంటున్న వారు




6-23 నెలల వయస్సులో తల్లిపాలుతో పాటు సరియైన ఆహారం తీసుకుంటున్నవారు



## నిర్దేశించిన ప్రకారం తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య మరియు 2 సం॥లోపు పిల్లలకు అందించవలసిన పోషణపద్ధతులలో పురోగతి సాధించడం ఎలా?

## (ఇందులకు దోహదపడే కొన్ని కీలక అంశాలు)

### తల్లిపాల సంస్కృతి అభివృద్ధికి నిధుల సేకరణ.



ప్రపంచ బ్యాంకు పరిశీలనలో తల్లిపాలకై వెచ్చించే ప్రతి డాలరు డబ్బుకు 35 డాలర్ల ప్రతిఫలము వస్తుందని విశదమైనది. ఈ పరిశీలన ప్రకారం పుట్టిన ప్రతి బిడ్డకు ప్రతి సం॥ 5 డాలర్లు డబ్బు వెచ్చించినట్లుయితే ప్రపంచ లక్ష్యమైన మొదటి 6 నెలల పూర్తి కాలం కేవలం తల్లిపాలు త్రాగేవారి శాతం (50%) ను సాధించవచ్చు.

తల్లిపాల సంస్కృతి రక్షణ, ప్రోత్సాహం, సహకారమునకు నిధులు అవసరము ఉన్నప్పటికి తగినంత నిధులు కేటాయించబడడం లేదు. ఈ విషయంలో తల్లిపాల ప్రోత్సాహకులు, సహాయ సంస్థలు మరియు ఆర్థిక మంత్రిత్వ శాఖల నుంచి ఆర్థిక సహకారానికి దృష్టిపెట్టవలసివున్నది. గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే తల్లిపాల ప్రోత్సాహానికోసమే ప్రత్యేక నిధులు కేటాయించబడి, పర్యవేక్షించినట్లైతే తల్లిపాల సంస్కృతి పురోగతికి దోహదమవుతుంది.


నిధుల సమీకరణంలో ప్రజాశ్రేయస్సు మరియు తల్లిపాలు ఇచ్చే తల్లుల దృష్ట్యా ఆహార పరిశ్రమ సంఘాలు మరియు వారి సంస్థలను భాగస్వాములను చేయకుండా చూడాలి. **(avoid partnering with baby food industry associations and front organizations)**

### సంబంధిత ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల పటిష్ఠ అమలు

భారత ప్రభుత్వం 2016 వ సంవత్సరము ఆగష్టు నెలలో తల్లిపాల సంస్కృతి పెంపొందించడానికి "మా" (MAA_Mother's Absolute Affection) అనే దేశవ్యాప్త కార్యక్రమము ప్రవేశపెట్టినది. ఇందులో తల్లులకు, కుటుంబ సభ్యులకు తల్లిపాలకు సంబంధించి ప్రత్యక్ష సలహాలు, సహకారాలు (Counselling) అందించడమే ప్రధాన కర్తవ్యము. ఈ కార్యక్రమము చక్కగా అమలు చేసి తద్వారా బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లిపాలు అందించడం, 6 నెలల వయస్సు కాలం వరకు కేవలం తల్లిపాలు ఇప్పించడం పెంపొందించాలని అన్ని రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించడమైనది.

తల్లిపాల సంస్కృతి రక్షణకు భారత ప్రభుత్వం తీసుకువచ్చిన శిశుఆహార చట్టం-1992 సవరణలతో 2003 **(Infant Milk Substitutes, Feeding Bottles and Infant Food (Regulation of Production, Supply and Distribution) Act, 1992 (The IMS Act) and Amendment Act 2003.)** పరిష్టముగ అమలుచేయవలసి ఉన్నది. జిల్లా స్థాయి వరకు ఈ చట్టంపై అవగాహన కలిగించి అమలు పరచాలని ఈ మధ్యనే భారత ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించినది.

పిల్లలకు మొదటి 6 నెలల వయస్సు పూర్తి కాలం కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించడానికి వీలుగా ఉద్యోగస్తులైన తల్లులకు భారత ప్రభుత్వం 2017సం॥లో మాతృత్వరక్షణ విధానములో భాగంగా 26 వారాల మాతృత్వపు సెలవును, మరి కొన్ని ప్రయోజనాలను (new policy on maternity protection) ప్రకటించినది. ఈ సౌకర్యము ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థల లోని వారికి కూడా వర్తించేలా చేసి, తల్లిపాల సంస్కృతిని పెంపొందించాలి.



తల్లిపాల సంస్కృతికి దోహదపడే 10 సూత్రాల శిశుమైత్రి ఆసుపత్రుల పథకాన్ని (Baby Friendly Hospitals) పునరుద్దరించి పటిష్టముగా ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యశాలలో అమలుచేసి వైద్యశాలలన్నింటిలోను తల్లిపాలకై సలహాలు సహకారాలు (Lactation Counseling Support) అందించే ప్రత్యేక సౌకర్యము కల్పించవలసి ఉన్నది.

## సమాజస్థాయిలో తీసుకోవలసిన చర్యలు



Lalitpur Personified (Version 2015)

తల్లిపాల సంస్కృతి, 2 సం॥లోపు పిల్లల పోషణ పద్ధతులు పెంపొందించడానికి తల్లులకు సమాజ స్థాయిలో సహకారం చాలా అవసరం. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం-లలిత్‌పూర్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సహకారముతో తల్లుల సహకార గ్రూపులు (Mother Support Groups) ఏర్పరచి వారి ద్వారా తల్లులందరికి తమ పిల్లలకు 2 సం॥ వయస్సు వరకు అందించవలసిన తల్లిపాలు మరియు అదనపు ఆహారము గురించి ప్రత్యక్షంగా సలహాలు, సహకారాల కార్యక్రమము నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమము పర్యవశానంగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 4 లో ఈ జిల్లాలో 71.3% పిల్లలు మొదటి 6 నెలల వయస్సు పూర్తికాలం తల్లిపాలు (Exclusive Breastfeeding) త్రాగుతున్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద ఈ సంఖ్య 41.6%. దేశవ్యాప్తంగ ఇది 54.9%. (https://www.youtube.com/watch?v=n8SQ-o6quug) ఈ జిల్లా విజయాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి జిల్లాలో సంబంధిత ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ముందుకు వచ్చి తల్లుల సహకార గ్రూపులు ఏర్పరచి తల్లులకు సహకరించవలసి ఉన్నది.

## కుటుంబ స్థాయిలో చర్యలు



భర్తతో పాటు కుటుంబములోని ప్రతి ఒక్కరు, సన్నిహితులు ఇలా అందరూ సహకరించినట్లైయితే ప్రతి తల్లి ఉత్సాహంగా, ధైర్యంగా తన బిడ్డకు తల్లిపాలు నిర్దేశించిన విధంగా అందించగలగుతుంది. ముఖ్యంగా తల్లికి ఇంటిలో పని ఒత్తిడిని తగ్గించడం, తల్లిపాల గురించి చక్కటి సమాచారము అందించడం, ఆరోగ్య సమస్యలు ఏమైన ఉంటే వైద్య సహాయము అందించడం మొదలగునవి చేయవలసి ఉన్నది.

ఈ మధ్యనే B.P.N.I. సంస్థవారు "స్తనపాన్ సురక్ష" (Stanpan Suraksha) (App - Google Play and IOS) అనే చరవాణి కార్యక్రమము ద్వారా తల్లులకు సహాయ సహకారాలు అందించే సౌకర్యం ప్రారంభించారు. ఈ సౌకర్యాన్ని ప్రతి తల్లి ఉపయోగించుకోవచ్చును.




## సంబంధిత ఆహార పరిశ్రమలవారి భాధ్యత

ఆహార పరిశ్రమలవారు ఆహారానికి సంబంధించిన జాతీయ ఆహార ప్రమాణాలను (National Food Standards) మరియు చట్టాలను ముఖ్యముగా పాల పొడరు, శిశుఆహారము, పాల బాటల్‌ల విక్రయానికి సంబంధించిన వాణిజ్య పద్ధతులను క్రమబద్ధీకరించే (శిశు ఆహార చట్టం -1992 సవరణలతో2003) చట్టాన్ని తూచా తప్పకుండా ఆచరించి తల్లిపాల సంస్కృతికి దోహదము చేయాలి. వారి సంస్థలలో పనిచేసే తల్లులందరికి మాతృత్వరక్షణ కల్పించాలి. పరిశ్రమలవారు తమ ఉత్పత్తుల వ్యాపార అభివృద్ధికి తల్లులను, ఆరోగ్య కార్యకర్తలను ప్రత్యక్షంగా, పరోక్షంగా కలవడం మరియు ప్రోత్సాహకాలు అందించడం లాంటివి చేయరాదు.

(Baby food companies or their allies/front end groups have no business to engage directly or indirectly with health workers or their Organisations such as sponsorship, funding educational courses, seminars, meetings, conferences, mothers, hospitals and any government agency responsible for promoting optimal breasfeeding and infant and young child feeding).



# మనం ఏమి చేయాలి ?

1. స్థానికంగా ఆశక్తిగల వ్యక్తులను మరియు లాభాపేక్ష ఆశించని సంస్థలను కలుపుకొని తల్లిపాల సంస్కృతి పురోగతికి చర్యలు తీసుకోవాలి.
2. “తల్లిపాల ప్రోత్సాహానికి ప్రత్యేక నిధులు కేటాయించి పిల్లల ప్రాణాలను కాపాడండి”
   అనే అంశముతో సంతకాలు సేకరించిన వినతిపత్రాన్ని గౌరవ ప్రధానమంత్రిగారికి అందేలా B.P.N.I. సంస్థకు చేరవేయాలి.
   (Available at http://bpni.org/wbw-2017 and‘Stanpan Suraksha’ mobile App)
3. లలితపూర్ జిల్లాలోలాగ తల్లుల సహకార గ్రూపులతో తమ రాష్ట్ర/జిల్లా స్థాయిలో తల్లులకు సహకరించే ప్రయత్నంచేయాలి.
4. సభలు, సమావేశాలు నిర్వహించి **2017**వ సం॥లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన **26** వారాల మాతృత్వ సెలవుతో సవరించిన మాతృత్వ రక్షణ(Revised Maternity Benefit (Amendment) Act, 2017) చట్టంపై యాజమాన్యాలకు, తల్లులకు అవగాహన కలిగించాలి.
5. B.P.N.I.వారి “స్థనపాన్ సురక్ష” (Stanpan Suraksha) చరవాణి కార్యక్రమాన్ని సంబంధిత భాగస్వాముల ద్వారా ప్రోత్సహించడం మరియు ఈ కార్యక్రమము ద్వారా ఆహార పరిశ్రమలవారి శిశుఆహార చట్ట ఉల్లంఘన ప్రోత్సాహక తప్పిదాలను గుర్తించి B.P.N.I. వారికి తెలియపరచడం  చేయాలి.

## Resources

1. Ministry of Health, Government of India letter to States Secretaries on implementation of the IMS Act
   *http://bpni.org/WBW/2017/Letter-MOH-IMS-Act-2017.pdf*
2. Maternity Benefit Amendment Act 2017
   *http://labour.gov.in/sites/default/files/Maternity%20Benefit%20Amendment%20Act%2C2017%20.pdf*
3. Clarification on Recently Notified Maternity Benefit (Amendment) Act,2017
   *http://www.labour.nic.in/sites/default/files/The%20Maternity%20Benefit%20%28Amendment%29%20Act%2C2017%20-Clarifications.pdf*
4. Salient features of the Maternity Benefit (Amendment) Act, 2017
   *http://bpni.org/WBW/2017/Salient-feature-Maternity-Benfit-Act-2017.pdf*
5. Lalitpur Personified (Version 2015)
   *https://www.youtube.com/watch?v=n8SQ-o6quug*

## References


1. Cesar G Victora, Rajiv Bahl, Aluísio J D Barros, Giovanny V A França, Susan Horton, Julia Krasevec, Simon Murch, Mari Jeeva Sankar, Neff Walker, Nigel C Rollins, for The Lancet Breastfeeding Series Group*. Breastfeeding in the 21st century: epidemiology, mechanisms, and lifelong effect Lancet 2016; 387: 47590

2. Joint statement by the UN Special Rapporteurs in support of increased efforts to promote, support and protect breast-feeding.
*Http://www.ohchr.org/EN/NewsEvents/Pages/DisplayNews.aspx?NewsID=20871*

3. World Health Organization, UNICEF. Protecting, promoting and supporting breastfeeding: the special role of maternity services.
*http://whqlibdoc.who.int/ publications/9241561300.pdf. Published 1989. Accessed February 8, 2013.*

4. World Breastfeeding Trends Initiative, 4th Assessment of India's Policies and Programmes on Infant and Young Child Feeding 2015.
*http://bpni.org/report/WBTi-India-Report-2015.pdf*

5. Kushwaha KP, Sankar J, Sankar MJ et al. Effect of Peer Counselling by Mother Support Groups on Infant and Young Child Feeding Practices: The Lalitpur Experience. Plos One 2014; 9(11): e109181.


## What is BPNI

BPNI is a 25 years old registered, independent, non-profit, national organisation that works towards protecting, promoting and supporting breastfeeding and appropriate complementary feeding of infants and young children. BPNI works through advocacy, social mobilization, information sharing, education, research, training and monitoring the company compliance with the IMS Act. BPNI is the Regional Coordinating Office for International Baby Food Action Network (IBFAN) Asia.

## BPNI's Ethical Policy

BPNI does not accept funds or any support from the companies manufacturing baby foods, feeding bottles or infant feeding related equipments. BPNI does not associate with organizations having conflicts of Interest.

## Acknowledgements


This action folder has been produced by the Breastfeeding Promotion Network of India (BPNI)/ International Baby Food Action Network (IBFAN)-Asia with the Support of the Swedish International Development Cooperation Agency (Sida).



**Written by:** Dr. Shoba Suri and Dr Arun Gupta

**Edited by:** Dr JP Dadhich and Nupur Bidla

**Designed by:** Amit Dahiya


**WBW 2017 Telugu Action Folder**

**Resource: BPNI's WBW 2017 English Action Folder**

***Telugu Translation by***


**Dr. K. KESAVULU**

**Central Co-ordination Committee Member - BPNI**
**Civil Surgeon Paediatrician,**
**Medical Superintendent, Govt. District Hospital,**
**Andhra Pradesh Vaidya Vidhana Parishad, HINDUPUR-515 201. A.P.**
**e-mail: doctorkesavulu@rediffmail.com**



bpni IBFAN

**Breastfeeding Promotion Network of India (BPNI)**

**Asia Regional Coordinating Office for IBFAN**

*Address:* BP-33, Pitampura, Delhi 110 034.
*Tel:* +91-11-27312705, 27312706, 42683059
*Email:* bpni@bpni.org. *Website:* www.bpni.org